COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 30 సెప్టెంబర్, 2020.

బాబ్రీ మసీదు కూల్చివేత కేసులో బిజెపి, విహెచ్‌పి, ఆరెస్సెస్ నేతలందరినీ నిర్దోషులుగా విడిచిపెడుతూ లక్నోలోని సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం బుధవారం ఇచ్చిన తీర్పు న్యాయాన్ని ఆలస్యం చేయడమే కాదు, నిరాకరించేదిగా ఉన్నది. దీర్ఘకాలంగా విచారణ జరిపి వెలువరించిన ఈ తీర్పులో హేతుబద్ధత లోపించింది. గత ఏడాది నవంబరు 8న అయోధ్య స్థలి వివాదంపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులో బాబ్రీ మసీదు కూల్చివేత అక్రమం అని స్పష్టంగా పేర్కొనగా, సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం ఈ కేసులో ప్రధాన నిందితులను నిర్దోషులుగా విడిచిపెట్టడం పలు అనుమానాలకు తావిస్తోంది. మన దేశ లౌకిక, ప్రజాతంత్ర విలువలకు మచ్చ తెచ్చే ఈ తీర్పుపై సుప్రీం కోర్టులో సిబిఐ సవాల్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి